


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02 4PM






## హోలీ వేడుకల్లో అపశృతి..
# ట్యాంకు కూలి చిన్నారి మృతి

నారాయణపేటలో హోలీ వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గోపాల్‌పేట వీధిలో ఉన్న ఓ మంచినీటి ట్యాంకు వద్ద చిన్నారులు హోలీ ఆడుకుంటుండగా అకస్మాత్తుగా అది కూలిపోయింది. దీంతో ట్యాంకు సిమెంట్ ముక్కలు వారిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వచ్చి చిన్నారులను జిల్లా దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ లక్ష్మీ ప్రణీత (12) అనే చిన్నారి మృతి చెందింది. ప్రణీత అనే చిన్నారికి చెయ్యి వీరుగగా హరిప్రియకు కాలు విరిగింది. కాగా, స్థానికులు ప్రమాదానికి కారణమైన ట్యాంకును పూర్తిగా తొలగించారు. అయితే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# టీడీపీలోకి రఘురామకృష్ణం రాజు?

నర్సాపురం ఎంపీ టిక్కెట్ ఆశించిన రఘురామకృష్ణ రాజుకు ఊహించని షాక్ తగిలింది. బీజేపీ అభ్యర్థిగా శ్రీనివాసవర్మను బరి లోకి దింపడంతో ఆయనకు నిరాశే ఎదురయ్యింది. జగన్ ఇన్‌ఫ్లూయెన్స్ చేయడం వల్లే టిక్కెట్ రాలేదని రఘురామ సంచలన ఆరోపణలు చేశారు. రఘురామకృష్ణంరాజుకు నరసాపురం ఎంపీ టికెట్ దక్కలేదు..! కానీ 2-3 వారాల్లో ఏమైనా జర గొచ్చని ఆయన అంటున్నారు. ఈ మాటల అర్థమేంటి..! ఆయన TDPలో చేరాలనుకుంటున్నారా..! తాజా పరి ణామాల్ని బట్టి చూస్తే ఈ విషయంలో ఇంకొంచెం క్లారిటీ వచ్చినట్టు కనిపిస్తోంది. ముందుగా కూటమిలో సీట్ల లక్కల ప్రకారం విజయనగరం BJPకి అను కున్నారు. కానీ.. రాజంపేట BJPకి ఇచ్చి విజయన గరంలో TDPనే పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆ సీటు రఘురామకు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఐతే.. నరసాపురం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఉండి నుంచి అసెంబ్లీకి రఘురామ పోటీ చేసే అవకాశం ఉన్నట్టు కూడా వస్తున్నాయి.

# బెంగళూరు vs పంజాబ్

## ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈ రోజు రాత్రి 7:30 గంటలకు..

ఆరవ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్‌తో తలప డనుంది. సోమవారం ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. కాగా తొలి మ్యాచ్ లో ఓడిన ఆర్సీబీ పంజాబ్ పై గెలిచి బోణి కొట్టాలనుకుంటోంది. మరోవైపు పంజాబ్ తన విజయ పరంపరను కొనసా గించాలని చూస్తోంది. లీగ్ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడిన శిఖర్ ధావన్ టీమ్ సునాయసంగా గెలుపొందింది. తద్వారా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించాలని పంజాబ్ లక్ష్యంగా పెట్టుకుంది. అంతకంటే ముందు ఇరు జట్ల మధ్య మ్యాచ్ రిపోర్టును పరిశీలిస్తే.. పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లను చూస్తే.. ఆర్సీబీపై పంజాబ్ దే పైచేయిగా కనిపిస్తుంది. ఐపీఎల్ చరిత్రలో ఇరు జట్లు 31 సార్లు తలపడ్డాయి. ఈ సమయంలో పంజాబ్ కింగ్స్ 17 మ్యాచ్‌లు గెలుపొందగా, మరోవైపు RCB 14 మ్యాచ్‌లు గెలిచింది. ఇక IPL 2024లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రదర్శనను పరిశీలిస్తే, టోర్నమెంట్ మొదటి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ RCBని 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఐపీఎల్ 2024 రెండో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 9 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. పంజాబ్ ఈ లక్ష్యాన్ని సునాయసంగా ఛేదించింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు

ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేష్ కార్తీక్, సుయేష్ ప్రభుదేశాయ్, విల్ జాక్వెస్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, విజయ్ కుమార్ వైషాక్, ఆకాశ్ దీప్, ., మహ్మద్ సిరాజ్, రీస్ టోప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, కామెరాన్ గ్రీన్, అల్జారీ జోసెఫ్, యష్ దయాల్, టామ్ కరణ్, లక్కీ ఫెర్గూసన్, స్వప్నిల్ సింగ్, సౌరవ్ చౌహాన్.

పంజాబ్ కింగ్స్ జట్టు

శిఖర్ ధావన్ (కెప్టెన్), మాథ్యూ షార్ట్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జితేష్ శర్మ, సికిందర్ రజా, రిషి ధావన్, లియామ్ లివింగ్‌స్టోన్, అథర్వ తేదే, అర్ష్‌దీప్ సింగ్, నాథన్ ఎల్లిస్, సామ్ కరణ్, కగిసో రబడ, హర్‌ప్రీత్ బ్రార్, రాహుల్ చాహర్, హర్‌ప్రీత్ భత్రి ., విద్వాత్ కావరప్ప, శివమ్ సింగ్, హర్షల్ పటేల్, క్రిస్ వోక్స్, అశుతోష్ శర్మ, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, శశాంక్ సింగ్, తనయ్ త్యాగరాజన్, ప్రిన్స్ చౌదరి, రిలే రోసో.





# హోలీ రోజు తెలుపు దుస్తులే ఎందుకు?

హోలీ నాడు తెలుపు రంగు దుస్తులే ధరిస్తారు. హోలీనాడు రాహువు చాలా కోపంగా ఉంటాడట. అందుకే ఆయన కోపాన్ని తప్పించుకోవడానికి తెలుపు దుస్తులు ధరిస్తారని 'సనాతన ధర్మం' చెబుతోంది. అంతేకాదు, వసంతంలో వచ్చే ఈ పండగ నాటికి ఎండ తీవ్రత పెరుగుతుంది. దాన్ని తట్టుకునేందుకు తెలుపు రంగు దుస్తుల్ని ధరించడం సంప్రదాయంగా వస్తోంది. పైగా రంగుల పండగ.. వర్ణాలన్నీ దుస్తులపై కనిపించి మురిపిస్తేనేగా సంబరం.




# ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ 43.2%

వేతన సవరణలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43.2 శాతం కరువు భత్యం(డీఏ) ఖరారైంది. వేతన సవరణ అనంతరం ఉండే మూలవేతనంపై అంతమేర కరువు భత్యాన్ని లెక్కించి జీతంలో భాగంగా చెల్లించనున్నారు. ప్రభుత్వం సవరించిన ఇంటిఅద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ) తాజా వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తించనున్న విషయం తెలిసిందే. హెచ్‌ఆర్‌ఏ భారీగా తగ్గిపోవటంతో ఉద్యోగుల వేతనంపై పెద్ద ప్రభావమే చూపనుంది. హెచ్‌ఆర్‌ఏలో కోత వల్ల, కొత్త జీతం ఆశించిన స్థాయిలో పెరగలేదని ఉద్యోగులు కొంత ఆందో ళనతో ఉన్నారు. కానీ, ఇప్పుడు మెరుగైన కరువు భత్యం అంద నుండటంతో.. ఆ వెలితి కొంత తీరినట్టేనని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 82.6 శాతం ఉంది. ఇప్పుడు 2017 ఏప్రిల్ నాటి వేతన సవరణను అమ లులోకి తెస్తున్నందున, అప్పటికి ఉన్న 31.1 శాతం డీఏ ఉద్యోగుల మూల వేతనంలో కలిసి పోతుంది. అది పోయిన తర్వాత 51.5 శాతం డీఏ ఉంటుంది. దాన్ని ఉన్నది ఉన్నట్టుగా మూలవేతనంపై లెక్కించరని తెలుస్తోంది. వేతన సవరణ పద్ధతిలో భాగంగా దాన్ని న్యూట్రలైజ్ చేసి కొత్త డీఏను ఖరారు చేస్తారు. ఆ లెక్క ప్రకారం.. తాజా డీఏ 43.2 శాతంగా తేలింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ నాలుగు విడతల డీఏ బకాయిలు పేరు కుపోయి ఉన్నాయి.

# బీజేపీ అభ్యర్థిగా 'సందేశ్‌ఖాలీ' బాధితురాలు



పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృ త్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లువచ్చిన ఆరోపణలు దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. తాజాగా ఈ ప్రాంతం మరోసారి తెరపైకి వచ్చింది. 'సందేశ్‌ఖాలీ' వివాదంలో బాధిత మహిళకు బీజేపీ టికెట్ ఇవ్వడమే ఇందుక్కారణం. బీజేపీ ఆదివారం 111 మంది అభ్యర్థులతో ఐదో జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో పశ్చిమ బెంగాల్‌లోని బసిర్‌హాట్ స్థానం నుంచి రేఖా పత్రాను నిల బెట్టింది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోనే సందేశ్‌ఖాలీ గ్రామం ఉంది. షాజహాన్ షేక్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖ.. కొద్ది నెలల క్రితం ఇక్కడ మహిళలు చేపట్టిన ఆందోళనలకు నాయకత్వం వహించారు. అతడి అనుచరుల బెది రింపులకు లొంగకుండా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడమే గాక.. కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆందోళనల సమయంలో భాజపా నేత సువేందు అధికారి.. రేఖ ఇంటికి వెళ్లి అండగా నిలిచారు. ఇటీవల ప్రధాని మోదీ బరసత్ పర్యటనకు వచ్చిన సమయంలో రేఖతో పాటు సందేశ్‌ఖాలీ మహిళలు ఆయనతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కమలం పార్టీ ఆమెకు టికెట్ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. బసిర్‌హాట్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రస్తుతం టీఎంసీ నేత, నటి నుస్రత్ జహాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ఆమెను పక్కనబెట్టి హాజీ నురుల్ ఇస్లామ్‌ను అభ్యర్థిగా ప్రక టించింది. పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 42 లోక్‌సభ స్థానా లుండగా.. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు మొత్తం ఏడు విడతల్లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి.


# రెండో పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షలు



భర్త చనిపోయి ఒంటరిగా ఉంటున్న మహిళలను ఆదుకునేందుకు ఝార్ఖండ్ ప్రభుత్వం వినూత్న పథకాన్ని అమలు చేస్తోంది. 'విధ్వ పున ర్వివాహ్ ప్రోత్సాహన్ యోజన' పేరుతో వితంతువులు రెండో పెళ్లి చేసుకునేలా ప్రోత్సహిస్తోంది. పెళ్లి చేసుకుని ఆ సర్టిఫికెట్‌ని, చనిపోయిన భర్త మరణ ధ్రువీకరణ పత్రాన్నీ సమర్పిస్తే- వారి ఖాతాలో రూ.2 లక్షలు జమ చేస్తోంది. ఈ పత్రాలను పెళ్లైన ఏడాదిలోపే సమర్పించాల్సి ఉంటుంది. ఏ అండా లేనివారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.

## మెదడులోని చిప్ సాయంతో
# పక్షవాత రోగి ట్వీట్

'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ కంపెనీ ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. పక్ష వాతరోగి నొలండ్ అర్బాగ్ మెదడులోని చిప్ సాయంతో మొదటిసారిగా ట్వీట్ చేశారు. 'నన్ను రోబో అనుకొని ట్విట్టర్ నన్ను నిషేధించింది. మస్క్ తిరిగి నా ఖాతాను పునరుద్ధరించారు' అని పోస్ట్ చేశారు. దానికి.. 'న్యూరాలింక్ టెలీపతి పరికరాన్ని ఉపయోగించి, ఆలోచనలతో చేసిన మొట్టమొదటి పోస్ట్' అని మస్క్ స్పందించారు.



## బోల్డ్ అవతార్‌లో
# అమీ జాక్సన్

బాలీవుడ్, సౌత్ చిత్రాల్లో కనిపించిన నటి అమీ జాక్సన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.అమీ జాక్సన్ తనకు సంబంధించిన ఫోటోలు మరియు వీడి యోలను షేర్ చేస్తూనే ఉంటుంది.అమీ జాక్సన్ ఇప్పుడు గ్లామరస్ చిత్రాలను షేర్ చేసింది. ఇదిలా ఉంటే, అమీ జాక్సన్ బోల్డ్ అవతార్‌లో కనిపించింది.ఎమీ జాక్సన్ ఎరుపు రంగు దుస్తులు ధరించి తన ఫిగర్‌ను ప్రదర్శించింది. ఈ చిత్రాలలో అమీ జాక్సన్ చాలా బోల్డ్‌గా కనిపించింది.అమీ జాక్సన్ కాబోయే భర్త ఎడ్ వెస్ట్‌విక్ హాలీవుడ్ పరిశ్రమలో సంగీత కారుడు మరియు నటుడు. ఇద్దరూ చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నారు.అమీ జాక్సన్ తరచుగా ఎడ్ వెస్ట్‌విక్‌తో అందమైన చిత్రాలను పంచుకుంటారు. అమీ జాక్సన్ మరియు ఎడ్ వెస్ట్‌విక్‌పై అభిమానులు చాలా ప్రేమను కురిపిస్తున్నారు.



## HOLI SPECIAL MOVIE POSTERS













# హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్

పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించడంతో బహుజన ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజాబలం వున్న నేతలను ఎంపిక చేయడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారు. లిస్టు ప్రకటన తోనే ఒక విశ్వాసం నెలకొనడం గమనార్హం. ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను ప్రజలు తిరిగి గుర్తుకుచేసుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఇది సర్వత్రా వ్యాపిస్తున్నది. ఈ నేపథ్యంలో ముందుకు వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది.



### మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్టు

1)ఖమ్మం - నామా నాగేశ్వర్ రావు(ఓసీ)
2) మహబూబాబాద్ (ఎస్టీ )మాలోత్ కవిత
3) కరీంనగర్ - బోయినిపల్లి వినోద్ (ఓసీ)
4)పెద్దపల్లి(ఎస్ .సి ) -కొప్పుల ఈశ్వర్
5)మహబూబ్ నగర్ - శ్రీనివాస్ రెడ్డి (ఓసీ)
6)చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్ (బీసీ)
7)వరంగల్ (ఎస్ .సి )-డాక్టర్ కడియం కావ్య
8)నిజామాబాద్ -బాజి రెడ్డి గోవర్ధన్ (బీసీ)
9)జహీరాబాద్ -గాలి అనిల్ కుమార్ (బీసీ)
10) ఆదిలాబాద్(ఎస్టీ ) - సక్కు ( ఆదివాసీ)
11 )మల్కాజ్ గిరి -రాగిడి లక్ష్మా రెడ్డి (ఓసీ)
12)మెదక్ -పి .వెంకట్రామి రెడ్డి (ఓసీ)
13)నాగర్ కర్నూల్ (ఎస్సీ )- ప్రవీణ్ కుమార్ .
14) సికింద్రాబాద్ - పద్మారావు గౌడ్ ( బీసీ)
15) భువనగిరి - క్యామ మల్లేశ్ (బీసీ)
16) నల్గొండ - కంచర్ల కృష్ణారెడ్డి (ఓసీ)
17) హైదరాబాద్ - గడ్డం శ్రీనివాస్ ( బీసీ)

## TATA IPL 2024 POINTS TABLE

| TEAMS | PLD | WON | LOST | N/R | POINTS |
|---|---|---|---|---|---|
| | 1 | 1 | 0 | 1.000 | 2 |
| | 1 | 1 | 0 | 0.779 | 2 |
| | 1 | 1 | 0 | 0.455 | 2 |
| | 1 | 1 | 0 | 0.300 | 2 |
| | 1 | 1 | 0 | 0.200 | 2 |
| | 1 | 0 | 1 | -0.200 | 0 |
| | 1 | 0 | 1 | -0.300 | 0 |
| | 1 | 0 | 1 | -0.455 | 0 |
| | 1 | 0 | 1 | -0.779 | 0 |
| | 1 | 0 | 1 | -1.000 | 0 |



## కూటమి అధికారంలోకి రాగానే పోలీసు నియామకాలు: నారా లోకేశ్

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే పోలీసు నియామకాలు చేపడతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తాడేపల్లిలో ఫైన్ ఉడ్ అపార్టుమెంట్ వాసులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. "ఐదేళ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. వాళ్లు గొడవలు సృష్టిస్తారు.. ఓర్పు, సహనంతో అందరూ ఓటు వేయాలి. మీ ఓటును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి. ఎందుకంటే జగన్‌ను మించిన దొంగ లేరు. సొంత బాబాయ్‌ని చంపి ఆ నింద మాపై వేశారు. ఐదు సంవత్సరాల తర్వాత నిజం బయటకు వచ్చింది. టీడీపీ హయాంలో మంగళగిరి ఆటోనగర్‌లో ఐటీ కంపెనీలు తీసుకొచ్చాం. సుమారు 2 వేల మంది వీటిలో ఉపాధి పొందుతున్నారు. అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి చేస్తాం. స్వర్ణకారుల కోసం సెజ్ ఏర్పాటు చేస్తాం" అని నారా లోకేశ్ అన్నారు.



# మహేష్ సినిమాలో ఆలియా భట్?

రాజమౌళి – మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఏషియాలోనే బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమా అని ప్రచారం జరుగుతుంది. దీంతో, రోజురోజుకు ఈ సినిమా పై రూమర్స్ ఎక్కువ అవుతున్నాయి. తాజాగా మరో కొత్త రూమర్ వినిపిస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ హీరోయిన్ గా నటించే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. మరి, ఆలియా భట్, నిజంగానే మహేష్ బాబు సరసన నటిస్తే.. ఆ క్రేజే వేరు. ఇక ఈ సినిమాలో మహేష్ చాలా ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. కాగా ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఈ కథా నేపథ్యం సాగుతుందట. ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాసే ప్రయత్నం చేశాను. కానీ రాజమౌళి మార్క్ స్క్రీన్ ప్లేనే ఉంటుంది అంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఈ సినిమాకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు.






## కేజ్రీవాల్ అంటే ప్రధాని మోడీకి భయం..

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి భయం.. అందుకే ఆయనను అరెస్ట్ చేయించారని శివసేన (ఉద్ధవ్ బాలా సాహెబ్ థాకరే) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు. అయితే, అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ మరింత ప్రమాదకరంగా మారారని ఆయన వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా వచ్చే ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఇండియా ఆప్ బ్లాక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇప్పటికే తెలియజేసింది.. ఈ ర్యాలీలో ఇతర నేతలతో కలిసి నేను కూడా పాల్గొంటానని ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు.

## బీజేపీలో చేరిన గాలి జనార్ధన రెడ్డి

కర్ణాటక మాజీ మంత్రి, కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీ వ్యవస్థాపకుడు గాలి జనార్దనరెడ్డి బీజేపీ గూటికి చేరారు. బెంగళూరులో సోమవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర, సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప సమక్షంలో జనార్దనరెడ్డి, ఆయన సతీమణి అరుణ లక్ష్మి కాషాయ కండువా వేసుకున్నారు. తన పార్టీని కూడా భాజపాలో విలీనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రధాని మోదీని మూడోసారి అధికారంలో నిలబెట్టేందుకు బీజేపీ కార్యకర్తగా పనిచేస్తా. ఎలాంటి షరతులు లేకుండా నేను పార్టీలో చేరా. నాకు ఏ పదవులూ వద్దు" అని అన్నారు. గాలి జనార్దనరెడ్డి చేరికను యడియూరప్ప స్వాగతించారు. ఇది మంచి నిర్ణయమని, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ కర్ణాటకలోని 28 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో గాలికి టికెట్ దక్కే అవకాశాలు లేవు. బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన తన స్నేహితుడు బి.శ్రీరాములుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన గాలి జనార్దనరెడ్డి అక్రమ గనుల తవ్వకాలకు పాల్పడ్డారని సీబీఐ అధికారులు 2011 సెప్టెంబరు 5న అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చి రాజకీయాల్లో కొనసాగినా, గతంలో మాదిరిగా ప్రభావాన్ని చూపించలేకపోయారు. ఇప్పటికీ బళ్లారి జిల్లాలోకి అడుగు పెట్టకుండా సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. అయితే, బీజేపీలో ఆయన చేరికతో బళ్లారి, కొప్పళ జిల్లాల్లో పార్టీకి మరింత బలం వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు.

## దేశంలోనే తొలిసారి.. టికెట్ రాలేదని పురుగుల మందు తాగిన ఎంపీ..



సాధారణంగా ఓ పార్టీ ఒకరికి టికెట్ ఇవ్వడానికి నిరాకరించిందంటే ఆయన ఏం చేస్తాడు. వేరే పార్టీలోకి జంప్ అయి అక్కడ టికెట్ సంపాదించడమో లేక స్వతంత్ర అభ్యర్థిగానో పోటీ చేస్తాడు. ఆర్థిక స్థోమత లేని వ్యక్తి ఇంట్లో కూర్చుంటాడు లేదా పార్టీపై బహిరంగంగా విమర్శలు చేసి చల్లబడతాడు. అంతేగా.. అయితే ఒకరు మాత్రం పార్టీ టికెట్ ఇవ్వలేదని ఏకంగా ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఇలాంటి ఘటన దేశంలో ఇదే తొలిసారి. ఏమైందంటే.. తమిళనాడుకు రాష్ట్రం ఈరోడ్ నియోజకవర్గానికి గణేశ మూర్తి(74) ఎండీఎంకే పార్టీ నుంచి ఎంపీగా ఉన్నారు. ఆయనకు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ టికెట్ నిరాకరించింది. ఎండీఎంకే ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకేతో చేతులు కలిపింది. పొత్తులో భాగంగా కొన్ని సీట్లను అధికార పార్టీకి త్యాగం చేశారు. ఇందులో ఈరోడ్‌కి డీఎంకే నుంచి ప్రకాశ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కి సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్న ఈయనకే ఈరోడ్ టికెట్ కన్ఫార్మ్ కావడంతో ఆ నియోజకవర్గ టికెట్ ఆశించిన గణేశ మూర్తికి ఆశాభంగం తప్పలేదు. పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించలేక.. బయటకీ చెప్పుకోలేక గణేశ లోలోపలే మదనపడ్డారు. చివరికి ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యారు. ఆదివారం రాత్రి 10 గంటలకు ఆయన పురుగుల మందు తాగారని కుటుంబ సభ్యులు చెప్పారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. టికెట్ నిరాకరించిన కారణంతో ఆయన తీవ్ర ఒత్తిడికి గురయ్యారని వారు అంటున్నారు.